క్లుప్తంగా

పరిహారం చెక్కుల పంపిణీ

కాగజ్‌నగర్‌టౌన్: చింతలమానెపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన వి.శంకర్, విజయ్‌లు 2021లో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో విద్యుత్ శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షల చొప్పున పరిహారం చెక్కులను మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అందించారు.

'32శాతం ఐఆర్ ప్రకటించాలి'

కాగజ్‌నగర్‌టౌన్: ప్రభుత్వం తక్షణమే పీఆర్‌సీ కమిషన్‌ను నియమించి 32 శాతం ఐఆర్ ప్రకటించాలని పీఆర్‌టీయూఎస్ మండల శాఖ అధ్యక్షుడు భిక్షపతి డిమాండ్ చేశారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం జెడ్పీఎస్ఎస్ బాలురు, బాలికల ఉన్నత పాఠశాల, జెడ్పీఎస్ఎస్ పెట్రోల్ పంపు, చింతగూడ పాఠశాలల్లో పీఆర్‌టీయూఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

విద్యార్థులకు శిక్షణ

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపీసీఎస్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఏపీపీసీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రతిభ పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. అధ్యాపకులు రాజశేఖర్ ఉన్నారు.

2వ ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్‌టౌన్: వైద్యఆరోగ్య శాఖలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన సీఐటీయూ జిల్లా మహాసభల సందర్భంగా ముఖ్య కార్యకర్తలతో వర్క్‌షాప్ నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'వాహన సురక్షిత యాప్' ఆవిష్కరణ

ఆసిఫాబాద్: ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సమాచారం అందించేలా ఏర్పాటు చేసిన డాడీస్ రోడ్ వాహన సురక్షిత యాప్‌ను శుక్రవారం జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ప్రారంభించారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ డాడీస్ రోడ్ డికాల్ వెహికిల్ సేఫ్టీ క్యూర్ డీసెల్ కేవలం రూ.599కి జీవితకాలం వ్యాలిడిటీతో పొందవచ్చన్నారు. నిర్వాహకులు మడావి సతీశ్, డిస్ట్రిబ్యూటర్లు లక్ష్మణ్, నగేశ్, వెంకటేశ్, కాంతారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



మాట్లాడుతున్న ఎంఈవో సుధాకర్

కెరమెరి: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాధికారి కుడ్మెత సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని కెలికే, భోలాపటార్, అంతాపూర్, ఇంద్రానగర్, పరంధోళి, ఎసాపూర్, గౌరీ తదితర పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రూమ్ టు రీడ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఎఫ్ఎల్ఎన్ కొనసాగించాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని పేర్కొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి



సభ్యత్వ నమోదు చేస్తున్న శ్రీనివాస్

దహెగాం: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు చిన రాస్పెల్లి, లగ్గాం, ఒడ్డుగూడ పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టులు భారీగా ఖాళీలు ఉండడంతో విద్యా ప్రమాణాలు కుంటుపడుతున్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న ట్రెజరీ బిల్లులు వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ మండల ఉపాధ్యక్షుడిగా కామెర శివరాంను నియమిస్తున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కుమురయ్య, తిరుపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, విజయ నిర్మల, శివరాం తదితరులు పాల్గొన్నారు.

అరకకు డిమాండ్!



బూర్గుడ గ్రామ శివారులో పత్తి పంటలో దౌర కొడుతున్న రైతు

- ఒక్క రోజుకు రూ.2 వేలు
- యాంత్రిక వ్యవసాయంతో దొరకని దౌరలు
- గ్రామాల్లో ఎడ్ల కొరత

ఆసిఫాబాద్‌రూరల్: వ్యవసాయం కొత్త పుంతలు తొక్కుతోంది. ఆధునిక వ్యవసాయంలో భాగంగా ట్రాక్టర్‌ల వినియోగం పెరగడంతో కీలకమైన కాడెడ్లు కనుమరుగవుతున్నాయి. చాలా మంది రైతులు ఆధునిక పద్ధతులను మరిచి ట్రాక్టర్‌తోనే వ్యవసాయ పనులు కొనసాగిస్తున్నారు. అరకతో ఒక రోజు చేసే పనిని ట్రాక్టర్ ఒక గంటలో పూర్తి చేస్తుంది. దీంతో చాలా మంది రైతులు ట్రాక్టర్లతోనే వ్యవసాయం చేస్తున్నప్పటికీ పత్తి మొలకెత్తిన తరువాత కలుపు నివారణకు, తేమ శాతం పెంచేందుకు మాత్రం అరకతో కూడిన దౌరతో సాగు చేయాల్సి ఉండడంతో అరకకు డిమాండ్ పెరిగింది. రైతులు మనిషితో సహా అరకతో కూడిన కాడెడ్లకు ఒక్క రోజుకు రూ.1500 నుంచి రూ. 2000 చెల్లిస్తున్నారు.

చేతినిండా పని..

ప్రస్తుతం కాడెడ్ల జతలు తక్కువగా ఉండడంతో ఏ గ్రామంలో చూసిన అరకకు డిమాండ్ పెరిగింది. పొలం పనుల్లో గొర్రు, అరకకు కాడెడ్లు వినియోగిస్తుంటారు. దీంతో పాటు పత్తిలో కలుపు నివారణకు, తేమ కోసం కాడెడ్లు వినియోగిస్తుండడంతో అరక ఉన్న రైతులకు వారం, పది రోజుల ముందే అడ్వాన్సులు ఇస్తున్నారు. ట్రాక్టర్ ఉన్న రైతులకు సైతం పత్తిలో అరక వినియోగం తప్పనిసరి. దీంతో అరకకు రోజుకు రూ.2000పైన చెల్లించినా దొరకని పరిస్థితి నెలకొంది.

పశువులను పోషించలేక..

ఒకప్పుడు ప్రతీ రైతుకు కాడెడ్లు, ఆవులు తప్పనిసరిగా ఉండేవి. ప్రస్తుతం ఆధునిక వ్యవసాయం మూలంగా బీడు భూములే లేకుండా పోతున్నాయి. దీంతో అనేక గ్రామాల్లో పశువుల మేత కోసం స్థలం లేక రైతులు వాటిని అమ్ముకుంటున్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాల్లోనే పశువులు కన్పిస్తున్నాయి. కాడెడ్లను పోషించే స్తోమత రైతులకు ఉన్నా వాటికి నీరు పెట్టడం, మేత వేయడం వంటి పనులు చేయలేక విక్రయిస్తున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో అరకతో వ్యవసాయం చేసే వారు చాలా తక్కువగా ఉంటున్నారు. ఒక్కో గ్రామంలో కనీసం 10 నుంచి 15 ట్రాక్టర్‌లు ఉంటున్నాయి. ఆసిఫాబాద్ మండలంలో సుమారు 300కి పైగా ట్రాక్టర్లు ఉన్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

పత్తికి దౌర తప్పనిసరి

మండలంలో రైతులు అధికంగా పత్తి సాగుపై ఆసక్తి చూపుతున్నారు. పత్తిలో గడ్డి నివారణకు, తేమ శాతం ఉండేలా చూసేందుకు కాడెడ్లతో దౌర తప్పనిసరి. నేను రెండెకరాల్లో పత్తి సాగు చేస్తున్న. దౌర పూర్తయ్యే వరకు సుమారు రూ.16 వేలు ఖర్చవుతున్నాయి. అయినా దౌర అనుకున్న రోజున దొరకడం లేదు.

\- సత్తయ్య, రైతు, బూర్గుడ

ఘనంగా నిత్యాన్నదాన సత్రం వార్షికోత్సవం

కాగజ్‌నగర్‌టౌన్: కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రం వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని నిత్యాన్నదాన కేంద్రంలో వేద పండితుడు కమలాకర్ శర్మ బృందం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. నిత్యాన్నదాన కేంద్రం ప్రారంభించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు కోనేరు కోనప్ప –రమాదేవి, జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు –రుక్మిణి దేవి, కోనేరు సాంబయ్య –ఉషా దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ గిరికుమార్, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి సందర్శన

ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన సత్రాన్ని శుక్రవారం త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ అన్నదానం మించిన దానం లేదన్నారు.

'త్యాగాలతోనే రాష్ట్రం అవతరణ'

కాగజ్‌నగర్‌టౌన్: ఉద్యమకారుల త్యాగాలతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు మార్త సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం తొలిదశలో 390 మంది, మలి దశలో దాదాపు 1400 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. పోరాటంలో అనేక మంది ఉద్యమకారులు విద్య, ఉద్యోగార్హత కోల్పోవడంతో పాటు జైలుశిక్ష అనుభవించారని, వారికి ప్రభుత్వం పింఛన్లు, ఇళ్లు, రూ.10లక్షల ఆర్థిక సాయం అందించాలని పేర్కొన్నారు. నారాయణ, దేవయ్య, మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడు రమణయ్య, ఆసిఫాబాద్ జిల్లా బాధ్యులు మీర్ సాబీర్ అలీ, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

దహెగాం: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మండల గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన యోధుడన్నారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ సంతోష్‌గౌడ్, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్, నాయకులు దామోదర్‌గౌడ్, శంకర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, నరేందర్ గౌడ్, నగేశ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

కౌటాల: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని మండల గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రపటానికి సంఘం మండలాధ్యక్షుడు ఫణిందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, సర్పంచ్ మౌనిశ్, ఉప సర్పంచ్ తిరుపతి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, గౌ డ సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్, రవీందర్‌గౌడ్, శైలజగౌడ్, అంజన్నగౌడ్, ప్రభాకర్, వినాయక్, చంద్రకాంత్, హరిష్, అక్షయ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి: బహుజనుల రాజ్యాధికారం కోసం కలలు కన్న సర్దార్ పాపన్న గౌడ్ జయంతిని మోకుదెబ్బ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్, సాగర్ గౌడ్, బాలేశ్ గౌడ్, నారాయణ గౌడ్ ఉన్నారు.

బెజ్జూర్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బీసీ బంధు గౌడ సంఘానికి కూడా అందజేయాలన్నారు. మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలకు ప్రభుత్వం భూమి కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నాగభూషణం గౌడ్, ప్రధాన కార్యదర్శి కార్తిక్ గౌడ్, ప్రచార కార్యదర్శి రవీందర్ గౌడ్, ఉద్యోగ సంఘం అధ్యక్షుడు అశోక్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతి గౌడ్, సభ్యులు సురేశ్ గౌడ్, తిరుపతి గౌడ్, సుధాకర్ గౌడ్, తిరుపతి గౌడ్, రమేశ్ గౌడ్, శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానెపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నానయ్య, నాయకులు వెంకన్న, నారాయణ, తిరుపతి, సంతోష్, ఆకాశ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.



దహెగాం: వేడుకల్లో పాల్గొన్న నాయకులు



బెజ్జూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

టీబీజీకేఎస్ కృషి ఫలితంగానే మార్పు

రెబ్బెన: టీబీజీకేఎస్ కృషి ఫలితంగానే నిర్ణీత మస్టర్లు పూర్తి చేస్తున్న బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌లుగా మార్చేందుకు యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం గోలేటిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉర్దూ మీడియం అభ్యర్థులకు ఉచిత శిక్షణ

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని వసుంధర డిగ్రీ కళాశాలలో ఈ నెల 23 నుంచి టీఆర్‌టీ, టెట్ కోసం సిద్ధమవుతున్న ఉర్దూ మీడియం అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉర్దూ మీడియం అభ్యర్థులు ఇతర వివరాల కోసం తన నంబర్ 7013930445పై సంప్రదించాలని సూచించారు.

షీ టీం సేవలపై అవగాహన

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల, బస్టాండ్ ఏరియాల్లో శుక్రవారం షీ టీం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. షీ టీం ఏఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో షీ టీం బృందం సభ్యులు పలు అంశాలపై ప్రజలకు, మహిళలకు అవగాహన కల్పించారు. షీటీం సేవలను వినియోగించుకోవాలని మహిళలు, యువతులకు విజ్ఞప్తి చేశారు.

కల్వర్టు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌక్ వద్ద శుక్రవారం రూ. 3.5లక్షల నిధులతో స్లాబ్ కల్వర్టు పనులను మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వార్డు కౌన్సిలర్ శరత్ లావణ్య ముదిరాజ్‌లు ప్రారంభించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

రేషన్ బియ్యం పట్టివేత

వాంకిడి: మండలం నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు. అందిన సమాచారం మేరకు బంబార గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించగా వాంకిడికి చెందిన సయ్యద్ తోఫిక్ అనే వ్యక్తి ఆటోలో అక్రమంగా 3 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తూ పట్టుబడినట్లు పేర్కొన్నారు. పట్టుబడిన బియ్యం విలువ రూ.6 వేలు ఉంటుందని, బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రుణమాఫీ సమస్యలపై సంప్రదించాలి

వాంకిడి: రైతుల రుణమాఫీ సందర్భంగా క్రాప్‌లోన్ అకౌంట్ నిలిపివేసి మాఫీ కాని వారు, రైతు మృతిచెందడంతో రుణమాఫీ కాని వారు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఏవో మిలింద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలున్న రైతులు క్రాప్‌లోన్ అకౌంట్ పాస్ బుక్కు, ఆధార్ కార్డు, పట్టా పాసు పుస్తకం వంటి వివరాలతో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

జోరుగా 'ఉపాధి' గ్రామసభలు

కెరమెరి: మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామసభలు జోరుగా కొనసాగుతున్నాయి. ఇటీవల డోర్ టు డోర్ సర్వేతో రెండేళ్లుగా చేపట్టిన ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని కొఠారి, అనార్‌పల్లి, గోయగాం, నిసాని, ధనోరా, బొరిలాల్‌గూడ, ఝరి, భోలాపటార్, సావర్‌ఖెడా, మోడి గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ గ్రామసభలు నిర్వహించారు. చేసిన పనులపై అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, ఎస్ఆర్‌పీలు సాయిలు, భగవంత్‌రావు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.



గోయగాంలో గ్రామసభ

వర్షం.. రైతుల్లో హర్షం



దహెగాంలో కురుస్తున్న వర్షం

దహెగాం/కౌటాల: జిల్లాలో 20 రోజులుగా వరుణుడి జాడ లేకపోవడంతో వరి సాగు పనులు నెమ్మదించిన విషయం తెలిసిందే. కొద్దిరోజులపాటు ఎండలు కూడా తీవ్రస్థాయిలో ఉండటంతో పంట చేలు ఎండిపోతున్నాయి. గురువారం పలు మండలాల్లో మోస్తరు వర్షం కురవగా, శుక్రవారం మరోసారి వాన పడింది. దీంతో పంటలకు జీవం పోసినట్టైందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో రానున్న రెండు మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. దీంతో రైతులు సాగు పనులు ముమ్మరం చేస్తున్నారు. పత్తిలో ఎరువులు వేసేందుకు సమయాత్తమవుతున్నారు. కౌటాలలో వర్షంతో మొరం రోడ్లు బురదమయంగా మారాయి.

వ్యాధులపై అవగాహన

జైనూర్: మండలంలోని జామిని గ్రామంలో వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రబలే వ్యాధులపై గ్రామస్తులు జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం మలేరియా ఫీల్డ్ అధికారి వినోద్ నేతృత్వంలో కళాజాత బృందం సభ్యులు అవగాహన కల్పించారు.

108లో ప్రసవం

జైనూర్: మండల కేంద్రంలోని కాశీ పటేల్‌గూడకు చెందిన రజిత అనే గర్భిణికి పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. గర్భిణీని 108 వాహనంలో శుక్రవారం ఉట్నూరు తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో ఈఎంటీ సీహెచ్ రవి, పైలెట్ లటపాటే ఉద్ధవ్ గర్భిణీకి వైద్య చికిత్స అందించగా మగ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డలను ఉట్నూరు ఆసుపత్రిలో చేర్పించినట్లు సిబ్బంది తెలిపారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

కాగజ్‌నగర్‌టౌన్: జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భీమేశ్ ఆరోపించారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు వెల్లడించారు.

'పోలీసులపై కేసు నమోదు చేయాలి'

నేరడిగొండ: గిరిజన మహిళలపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు ఎలాంటి కారణం లేకుండా గిరిజన మహిళపై చిత్రహింసలకు పాల్పడ్డారని మండిపడ్డారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

'పోడు'కు పట్టాలిచ్చిన ఘనత కేసీఆర్‌దే

జన్నారం: పోడు భూములకు పట్టాలిచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు భుక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని అలీనగర్, దొంగపల్లి, మల్యాల గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను వివరించారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పథకాలను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సర్పంచ్ హన్మంతరావు, మాజీ సర్పంచ్ పోశన్న, నాయకులు పాల్గొన్నారు.

5కే రన్ విజయవంతం చేయండి

తిర్యాణి: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అనంతరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఓటుహక్కుపై అవగాహన కోసం ఈనెల 19న మండల కేంద్రం నుంచి గిన్నెదరి గ్రామం వరకు నిర్వహిస్తున్న 5కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

కౌటాల: మండల కేంద్రంలో శనివారం 5కే రన్ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మస్కూర్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు ఉదయం 6 గంటలకు మినీ స్టేడియం నుంచి యాలపగూడ చౌరస్తా వరకు రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రెబ్బెన: ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గోలేటి టౌన్‌షిప్‌లో 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు. శనివారం ఉదయం 6 గంటలకు గోలేటి టౌన్‌షిప్‌లోని సింగరేణి బస్టాండ్ నుంచి భీమన్న స్టేడియం వరకు రన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కెరమెరి: 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు తమ ఓటు హక్కు కోసం ఫామ్ నంబర్ 6ను పూరించాలని ఎంపీడీవో మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి 27 వరకు ఓటరు నమోదుకు చివరి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇప్పటి వరకు పేరు నమోదు చేసుకోని వారు బీఎల్‌వో (అంగన్‌వాడీ), వీవోఏ, గ్రామ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటలకు పట్టణంలో 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, ఎంఆర్ఐ అబ్దుల్ ఖాలిక్‌లు తెలిపారు. స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో రన్ ప్రారంభమై, అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగుతుందన్నారు.

జైనూర్/లింగాపూర్: జైనూర్, లింగాపూర్ మండల కేంద్రాల్లో శనివారం ఉదయం 6 గంటలకు 'ఓటు హక్కు నా జన్మ హక్కు' కార్యక్రమంలో భాగంగా 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జైనూర్‌లో కుమురం భీం చౌక్ నుంచి సిర్పూర్ రోడ్ వరకు, లింగాపూర్‌లో గాంధీ చౌక్ నుంచి పిట్టగూడ రోడ్ వరకు కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు.

గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీ

సిర్పూర్(టి): సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ జిల్లా కోఆర్డినేటర్ (డీసీవో) బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల, సిర్పూర్ (టి)లో ఎంఈసీలో ఖాళీగా ఉన్న 27 సీట్లు, సీఈసీలో ఖాళీగా ఉన్న 9, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, సిర్పూర్ (టి)లో హెచ్‌ఈసీలో ఖాళీగా ఉన్న 14, సీఈసీలో ఖాళీగా ఉన్న 2, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల (కాగజ్‌నగర్)లో ఎంపీసీలో 10సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు ఈనెల 22లోపు స్థానిక కళాశాలల్లో నేరుగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు.

19న స్పాట్ అడ్మిషన్

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో మిగిలి ఉన్న ఇంటర్ ప్రథమ సంవత్సరంలోని సీట్లకు 19న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎంపీసీలో ఒక సీటు, బైపీసీ గ్రూప్‌లో 2 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.

విద్యార్థులకు అవగాహన

చింతలమానెపల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం పోలీస్ కళా బృందం సభ్యులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్‌కు పాల్పడవద్దని తెలిపారు. బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు. సభ్యులు సాగర్, రజలింగం, రోహిత్, సంఘవి, రజిత, శంకర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

కాగజ్‌నగర్‌టౌన్: మండలంలోని ఈజ్‌గాం గ్రామానికి చెందిన ఎస్.అనిరుద్ నీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మణిపూర్ నీట్ కళాశాలలో సీటు సాధించాడు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లగా అనిరుద్‌ను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అభినందించి రూ.10,000 ఆర్థిక సాయం చేశారు.